నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 11, అక్టోబర్ 2023 | పేజీలు: 04




# గ్రామాల్లో స్పీడ్ పెంచిన గులాబీ నేతలు

- అచ్చంపేటలో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గెలుపు కోసం సన్నాహాలు
- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మంత్రిగా చూడడమే మా ధ్యేయం..

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) చారకొండ వెంకటేష్, అక్టోబర్ 10:**

అచ్చంపేట నియోజకవర్గంలోని గులాబీ జెండాలతో పార్టీ నేతలు చేతబొనుకొని పార్టీ గెలుపే తమ లక్ష్యంగా ముందుకు వెళ్లడానికి పార్టీ శ్రేణులు సన్నాహాలు చేపడుతున్నారు. అచ్చంపేట పట్టణంలో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరవేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అనేక ప్రణాళికలు చేయుటకు సిద్ధమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల నుండి ప్రజలకు సీఎం కేసీఆర్ హయాంలో సంక్షేమ పథకాల గురించి క్షుణంగా గ్రామాలలో పల్లె పల్లె, గడప గడప తిరిగి ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి అదేవిధంగా అచ్చంపేటలో గులాబి జెండా ఎగరవేయడం ఖాయమని గులాబీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో మిగతా 2లో..






## విజిలెన్స్ అండ్ మానిటరింగ్ బృందం ఏర్పాటు

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 10**

కలెక్టరేట్‌లోని చాంబర్ నందు జిల్లాలో ఏర్పాటైన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీతో కలెక్టర్ కె.శశాంక, ఎస్పీ జి.చంద్రమోహన్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా స్థాయి సీజ్ డిస్పోజల్ కమిటీని నియమించడం జరిగిందని సరిహద్దుల్లో నిఘాను పటిష్టం చేయాలని నేషనల్ హైవే లో చెక్ పోస్టులలో పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా స్థాయి నిర్బంధ నిర్మూలన కమిటీ లో యు.మహేందర్, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్. మహబూబాబాద్ 8897252099, కిరణ్ కుమార్, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, మహబూబాబాద్ 9347363340, సత్యనారాయణ మూర్తి. లీడ్ బ్యాంక్ మేనేజర్, మహబూబాబాద్. 9849659993, గోపీనాథ్, సీనియర్ ఇన్స్పెక్టర్‌గా జిల్లా స్థాయి నగదు జప్తు నిర్మూలన కమిటీ మిగతా 2లో..

## ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించకుండా సహకరించాలి

### రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్-(నేటి ఫోకస్‌న్యూస్) అక్టోబర్ 10:**

జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించకుండా సహకరించాలని రాజకీయ పార్టీల నాయకులతో జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించకుండా జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల నియమావళి తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుందని సూచించారు. జిల్లాలో రాజకీయ పార్టీల నాయకులు నిబంధనలు, నియమావళిని స్పష్టంగా వివరించారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టకూడని కార్యక్రమాలతో పాటు వ్యవహరించాల్సిన తీరుపై కలెక్టర్ రాజకీయ పార్టీల నాయకులకు తెలియజెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందం ఎల్లప్పుడూ పర్యటిస్తుందని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు పలు సందేహాలను సమావేశంలో మిగతా 2లో..



## గ్రామాల్లో స్పీడ్ పెంచిన
# 'గులాబీ' నేతలు

(మొదటిపేజీ తరువాయి..)

అచ్చంపేట నియోజకవర్గమంతా సాగునీరుతో పచ్చబడి ప్రజలు రైతులు సుభిక్షంగా ఉంటారన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందని అలాంటిది ఒక్కసారి మంత్రి పదవి వస్తే ఈ ప్రాంతమంతా పచ్చటి పొలాలతో మన కల నెరవేరబోతుందన్నారు. అలాంటప్పుడు అచ్చంపేట పట్టణంలో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మంత్రిగా చూడడమే మా లక్ష్యమాని గులాబీ నేతలు ముక్తకంఠంతో అంటున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గులాబీ స్పీడును పెంచేందుకు నాయకులు తహతహలాడుతున్నారు.

## విజిలెన్స్ అండ్ మానిటరింగ్
# బృందం ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి..)

రోజువారీ అమలులో ఉన్న నిబంధనల ప్రకారం వివిధ బృందాలు సమర్పించిన నివేదికలను నివేదికలను తెలియజేయాలని అన్నారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, మహబూబాబాద్, తొర్రూర్ ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, ఎల్డీఎం సత్యనారాయణ మూర్తి,కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ మహేందర్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



# ఒత్తిడి లేని విద్య అందించడమే లక్ష్యం

- జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 10:**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఒత్తిడి లేని విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి తనిఖీ చేశారు. కళాశాల రికార్డులు, అధ్యాపకుల బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు తప్పకుండా సమయ పాలన పాటించాలని సూచించారు. విద్యార్థులకు సరైన సమయంలో సిలబస్ పూర్తి చేసి మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని కోరారు. అధ్యాపకులు విద్యార్థుల యొక్క సందేహాలను నివృత్తి చేస్తూ,ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత పొందే విధంగా ప్రతి అధ్యాపకుడు పాటుపడాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్ మొదటి సంవత్సరం లో ఇంగ్లీష్ ప్రాక్టికల్ కు 20 మార్కులు,థియరీకి 80 మార్కులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. నారాయణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించకుండా
# సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి..)

వ్యక్తం చేయగా అందుకు సంబంధించి వారి సందేహాలను కలెక్టర్ కె.శశాంక నివృత్తి చేశారు. అలాగే సీవిజిల్ యాప్‌ను వినియగించుకోవాలని అన్ని రాజకీయ పార్టీల వారు తమ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగా సమావేశంలో కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ జి.చంద్రమోహన్ మాట్లాడుతూ జిల్లాలో టీమ్‌ల వారీగా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా శాసన సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఖచ్చితంగా ఫాలో అయి ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అన్ని పార్టీలు సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహారావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఏళ్ళకంటి మహేంద్రనాథ్
# మరణం తీరని లోటు



- అంబేద్కర్ ఐడియాలజీతో ముందుకు వెళ్లిన మహేంద్రనాథ్
- నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) చారగొండ వెంకటేష్ అక్టోబర్ 10:**

అంబేద్కర్ ఐడియాలజీతో ప్రతినిత్యం ఏదో ఒక కార్యక్రమం చేసుకుంటూ పది మందిలో పేరు ప్రతిష్టలు పొందుతూ ముందుకు వెళుతున్న ఎల్లికంటి మహేంద్రనాథ్ 42 అనే వ్యక్తి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడం జరిగింది. మృతుడు ఎల్లికంటి మహేంద్రనాథ్ అంబేద్కర్ ఐడియాలజీతో ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వర్ధంతి సభలను తను ముందుండి కార్యక్రమాలు నిర్వహించే వారన్నారు. అచ్చంపేట పట్టణంలోని వలపట్ల 13వ వార్డు లో ఎల్లి కంటి మహేంద్రనాథ్ నివాసం ఉంటున్నాడు. అనారోగ్యం కారణంగా మృతి చెందడం పట్ల ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మృతుడు స్వగ్రామానికి వెళ్లి పూలమాలలు వేసి అనంతరం నివాళులు అర్పించారు. మృతుడు మహేంద్ర నాథ్ కుటుంబాన్ని ఓదార్చి ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నుంచి కౌన్సిలర్
# గజానంద్ సస్పెండ్



**తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 10:**

బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ నర్కుటి గజానంద్ ను సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ కమిటీ నాయకులు తెలిపారు. పట్టణ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వివరాలు వెల్లడించారు. పార్టీ నియమ చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కౌన్సిలర్ ను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 8వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన గజానంద్ తరువాతి రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే.





## పోలింగ్ కేంద్రాల్లో వసతి ఏర్పాట్లపై

# కలెక్టర్ పరిశీలన

**మరిపెడ (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 10:**

మహబూబాబాద్ మరిపెడ, డోర్నకల్ మండల కేంద్రాలలో రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో విధుల నిర్వహణ కై బందోబస్తు కు సిపిఎఫ్ బలగాల వసతి ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ జి.చంద్రమోహన్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ముందుగా మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ బాలుర ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించి సిపిఎఫ్ సిబ్బంది కొరకు ఉండటానికి వసతులకై ప్రస్తుతం ఉన్న విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా, వేరే భవనానికి తరలించే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకమైన కాంపౌండ్ ఏర్పాటు చేయాలని అవసరమైన కరెంట్, టాయిలెట్స్, మిషన్ భగీరథ నీటి సరఫరా, కార్పెంటర్ పనులలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిచేసి వసతిని ఏర్పాటు చేసి నెలాఖరులోగా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.అనంతరం డోర్నకల్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించి అనువైన కేంద్రాన్ని చూడాలని అధికారులను ఆదేశించారు.మహబూబాబాద్ పట్టణంలోని హస్తినాపురం వద్ద ఎస్సీ బాలుర సంక్షేమ కళాశాల వసతి గృహాలను పరిశీలించి భవనానికి అవసరమైన చోట మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు లేకుండ అన్ని సదుపాయాలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్కడ ఉన్న విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అన్ని వసతులు ఉన్న ప్రత్యామ్నాయ వసతి గృహానికి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డి.ఎస్పీ జి.వెంకటేశ్వరబాబు, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, ఆర్సీఓ ట్రైబల్ వెల్ఫేర్ రాజ్యలక్ష్మి, తొర్రురు, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు ప్రసన్నారాణి, రాజ్ కుమార్, మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్ తహసీల్దార్లు సైదులు, నాగభవాని పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 10:**

డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్ రావు తెలిపారు. పట్టణ కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాం చందర్ రావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బీజేపీ క్రియాశీల పాత్ర పోషించిందని, కానీ కేసిఆర్ కుటుంబం మాత్రమే తెలంగాణ తెచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ ప్రపంచంలో అగ్ర దేశాల సరసన చేర్చారని తెలిపారు. భారత్‌ను విశ్వ గురువుగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని, డిల్లీ వేదిక గా జి-20దేశాల సదస్సుకు మోడీ నాయకత్వం వహించి ఆ దిశగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ సర్కారు ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కారు ఉండడం వల్ల ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధి వేగంగా సాగుతుందన్నారు. ఓటమి ఎరుగని ధీరుడని గొప్పలు చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్ రావు సంతలో పశువులను కొన్నట్లు పక్క పార్టీ వాళ్ళను కొనుక్కోవడం సిగ్గుచేటని, నైతిక విలువలు లేకుండా కేవలం అధికారమే పరమావధిగా రాజకీయాలు చేస్తున్నాడన్నారు. విచ్చలవిడిగా డబ్బు, మద్యం, ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఖూనీ చేస్తూ ఎర్రబెల్లి దయాకర్ రావు దుష్ట రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, కౌన్సి లర్ కొలుపుల శంకర్, నాయకులు అలిసేరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, నడిగడ్డ ఉపేం దర్, జలగం రవి తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ సేవలు చిరస్మరణీయం

## టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీ కృష్ణ

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 10:**

ఉపాధ్యాయ ఉద్యమ కెరటం నాగటి నారాయణ సేవలు చిరస్మరణీయమని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ. మురళీకృష్ణ తెలిపారు. పట్టణ కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మాజీ సంఘ రాష్ట్ర నాయకుడు నాగటి నారాయణ ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సభకు జిల్లా కార్యదర్శి కె. బిక్షపతి అధ్యక్షత వహించగా మురళీకృష్ణ మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలపై నారాయణ అలుపెరుగని పోరాటం చేశాడని తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా, జేఏసీ కో-చైర్మన్ గా సుదీర్ఘ కాలం పని చేసి ఎన్నో చారిత్రక పోరాటాలకు నేతృత్వం వహించి ఉపాధ్యాయ, ఉద్యోగ చరిత్రలో తనదైన ముద్రవేశారని, తుదికంటా నిరాడంబరంగా జీవించి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. విలువలతో కూడిన ఉద్యమాలను నడిపించారని, పదవి విరమణ అనంతరం కూడా తల్లిదండ్రుల సంఘం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వానికి ఎన్నో ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య, సీనియర్ నాయకులు బందు నారాయణ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, ఆయా మండలాల బాధ్యులు యాకూబ్, రంజిత్, నర్సింహ స్వామి, జనార్ధన్, శేకర్, అజయ్, లింగరాజు, వంశీకృష్ణ, పార్వతి, చిరంజీవి, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

